ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి : ఎస్పీ

ప్రజాదివస్‌లో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మార్చి 24 : పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివస్‌లో 21 మంది నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలన్నారు. ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మరియు సూచనల మేరకు ఈ పత్రికా ప్రకటన జారీ చేయబడినది. తెలంగాణ అంతటా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ సామాగ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీ అయిన డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అంతర్గత ఆడిట్‌లో స్టాక్ కౌంట్స్‌లో కవర్ చేయబడని వ్యత్యాసాలు మరియు ఒకే వ్యక్తికి చెందిన అనధికృత ఆర్థిక లావాదేవీలు కనుగొనబడినందున ఈ స్టేట్‌మెంట్ జారీ చేసినది.

జరిగిన అక్రమ లావాదేవీలకు సదరు వ్యక్తి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఒప్పుకున్నారు. కంపెనీతో పరిష్కారాలు రాజీకి ఏకీభవించారు. ఈ యొక్క పరిణామం కంపెనీ సమగ్రతకు, విలువలకు చిహ్నం కాదు.

డిబిల్ పారదర్శకత, చిత్తశుద్ధి మరియు మోసం కొరకు జీరో-టాలరెన్స్ పాలసీకి కట్టుబడి ఉంటుంది. సదరు కంపెనీ ఉద్యోగులు మరియు వినియోగదారుల మధ్య అనధీకృత లావాదేవీలకు ఎలాంటి బాధ్యత వహించదు, దీనికి వారే బాధ్యులు. ఈ విషయం కంపెనీ పేరు ప్రతిష్టలు మరియు కార్యకలాపాలను ప్రభావితం చేయదు మరియు డిబిల్ నైతిక వ్యాపార పద్ధతులు మరియు క్రమబద్ధం చేసే నిబద్ధతను కొనసాగిస్తుంది.

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
సి.వి.రావంత్, అడ్వకేట్
అల్లాడి లా ఛాంబర్స్,
215, లేన్ నెం. 6, ఎమ్మెల్యే కాలనీ,
బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500 034, **9646916666.**

రాయితీతో వ్యవసాయ పనిముట్లు

చిట్యాల/ టేకుమట్ల, మార్చి 24 : వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాయితీతో కూడిన పనిముట్లు అందుబాటులో ఉన్నాయని ఏవోలు శ్రీనివాసరెడ్డి, కల్యాణిసోమవారం ప్రకటనలో తెలిపారు. చిట్యాల మండలానికి రోటోవేటర్లు 2, పవర్ స్ప్రేయర్లు 5, బ్యాటరీ స్ప్రేయర్లు 4, కల్టివేటర్లు 2, టేకుమట్ల మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు 3, పవర్ స్ప్రేయర్లు 8, రోటవేటర్లు 1, కల్టివేటర్ 2 , సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్స్ 1, బ్రెష్ కట్టర్స్ 1, బండ్ ఫార్మర్ 1 మంజూరైనట్లు వారుపేర్కొన్నారు. కాగా, ఈ సంవత్సరం పథకానికి మహిళా రైతులు మాత్రమే అర్హుల ని చెప్పారు. కావాల్సిన వారు తమ క్లస్టర్ పరిధిలోని ఏఈవోలకు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు దరఖాస్తు నింపి ఈనెల 26లోపు అందజేయాలని కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేస్ లసిటీ రికవరీ బ్రాంచ్-2 (20945), ఇం.నెం. 1-8-563/1, 1వ అంతస్తు, సంధ్యా థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500 020.

అనుబంధం-9
స్వాధీనతా ప్రకటన {రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత **శ్రీ మహమ్మద్ ఓలి పాష తండ్రి మసూద్** వారికి 20-08-2024 **తేదీనఁ డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 20-08-2024 నాటికి **రూ. 31,50,139/- (ముప్పై ఒక్క లక్షల యాభై వేల ఒక నంద ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 20.08.2024 నుండి పడ్డీని** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 24-03-2025న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 20-08-2024 నాటికి **రూ. 31,50,139/- (ముప్పై ఒక్క లక్షల యాభై వేల ఒక వంద ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) + 20.08.2024 నుండి వడ్డీ మరియు వ్యయాలు** మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిర ఆస్తి వివరణ

ఎస్‌ఆర్ఒ ములుగు వద్ద రిజిస్టర్ అయిన 22.04.2017 తేదీనాటి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1050/2017 ప్రకారం, **శ్రీ మహమ్మద్ ఓలి పాష తండ్రి మసూద్**కు చెంది ఉండి, తెలంగాణ రాష్ట్రం, ములుగు జిల్లా, కటారం మండలం, కటారం గ్రామ పంచాయతీ పరిధిలో కటారం రెవెన్యూ గ్రామం వద్ద గల 242 చ.గజాలు లేదా 202 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.47/ఎ వద్ద నివాస ఇల్లు యావత్తు, సరిహద్దులు: తూర్పు: 6 అ.రోడ్ మరియు ఖాళీ ప్రదేశం, పడమర: విక్రయదారు ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కొండపర్తి సుధాకర్ ఇల్లు, దక్షిణం: విక్రయదారు ఖాళీ ప్రదేశం.

తేది: 24-03-2025, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:**9908432153 & 7288826032.**
NTW-6572

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

CHANGE OF NAME
★I, **PULLURU VENKATESHWARLU** (Old Name) H.No. 1-114/1. Chintha Nekkonda, Parvathagiri (M), Warangal Rural Dist-506369, T.S. have Changed my name from PULLURU VENKATESHWARLU to **PULLURI VENKATESHWARLU** (New Name) **S/o PULLURU RAMAIAH** for all Purposes.
NTW-000

CHANGE OF NAME
★I, **PULLURU SWETHA** (Old Name) H.No. 1-114/1. Chintha Nekkonda, Parvathagiri (M), Warangal Rural Dist-506369, T.S. have Changed my name from PULLURU SWETHA to **PULLURI SWETHA** (New Name) **W/o PULLURI VENKATESHWARLU** for all Purposes.
NTW-000

WANTED
★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ : మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

ములుగు రూరల్ : ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

భూపాలపల్లి రూరల్/గణపురం/కాటారం, మార్చి 24 : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. మైక్రో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు. వ్యాధి సోకిన ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తిస్తున్నారని చెప్పారు. కాగా, క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గణపురం పీహెచ్‌సీ వైద్యాధికారి అనూష, కాటారం పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక సూచించారు. సోమవారం క్షయ వ్యాధి నిర్మూలనపై వేర్వేరుగా అవగాహన ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. వైద్యులు హరిక, తిరుపపతిరెడ్డి, గీత, వందన, సుమన్, వైద్య సిబ్బంది కృపావరం, రషీయా, రాజు, సమ్మయ్య, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో..

ములుగురూరల్/ఏటూరునాగారం : వైద్య సిబ్బంది క్షయ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన పెంపొందించాలని ములుగు డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ములుగు ప్రభుత్వ దవాఖాన వద్ద ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధిని అంతమొందించేందుకు వైద్య సిబ్బంది సమష్టి కృషితో పనిచేయాలన్నారు. ఒక వ్యక్తికి క్షయ వ్యాధి సోకితే గాలి ద్వారా మరో 10 మందికి వ్యాపిస్తుందని, దీనిపై అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ములుగు ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, వైద్యులు రాధిక, అనిల్, శ్రవణ్‌కుమార్, ప్రేమ్ సింగ్, ప్రసాద్, డెమో సంపత్, వైద్య సిబ్బంది దుర్గారావు, సంపత్‌రావు, సురేశ్‌బాబు, వెంకట్‌రెడ్డి, సమ్మయ్య, రాజు, రమేచ్, చంద్రమౌళి, దేవేందర్, నిర్మల, మేరీ పాల్గొన్నారు. అలాగే, ఏటూరునాగారం మండలంలోని చెల్పాక ఆశ్రమ పాఠశాలలో టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రొయ్యూరు పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత ఆధ్వర్యంలో చేపట్టిన శిబిరంలో గ్రామస్తులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. టీబీ లక్షణాల గురించి వైద్యురాలు వివరించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

వినతులు స్వీకరిస్తున్న పీవో చిత్రామిశ్రా

ఏటూరునాగారం, మార్చి 24 : గిరిజన దర్బార్‌లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా ఆదేశించారు. స్థానిక ఐటీడీఏలో సోమవారం గిరిజన దర్బార్‌ను నిర్వహించారు. స్వీకరించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మేనేజర్ శ్రీనివాస్, డీటీ అనీల్, ఐటీఐ ప్రిన్సిపాల్ జగన్‌మోహన్ రెడ్డి, డీటీ వెంకన్న, పాల్గొన్నారు.

తహసీల్‌లో ప్రజావాణి

కాటారం/ మొగుళ్లపల్లి, మార్చి 24 : కలెక్టర్ ఆదేశాలతో సోమవారం కాటారం, మొగుళ్లపల్లి తహసీల్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కాటారంలో వివిధ సమస్యలపై ఎనిమిది దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మొగుళ్లపల్లిలో 2 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ జాలి సునీత తెలిపారు. దరఖాస్తులను ఆయా శాఖలకు పరిష్కారం కోసం పంపించినట్లు చెప్పారు. కాటారం ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, పీహెచ్‌సీ వైద్యురాలు మౌనిక, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్, ఇరిగేషన్ ఏఈఈ రాజేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మినీ జాతరలో తప్పిపోయి.. శవమై కనిపించాడు

సారంగం(ఫైల్)

తాడ్వాయి, మార్చి 24 : గత ఫిబ్రవరిలో జరిగిన మేడారం సమ్మక్క, సారలమ్మల మినీ జాతరకు వచ్చిన జబ్బ సారంగం తప్పిపోగా అతడి మృతదేహం సోమవారం లభ్యమైంది. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా ఖానాపురం మండలానికి చెందిన సారంగం కుటుంబంతో కలిసి గత ఫిబ్రవరిలో మినీ జాతరకు వచ్చాడు. అదే రోజు ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. జాతర పరిసరాల్లో వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, సోమవారం సుడిగాలికి ధ్వంసమైన అటవీ ప్రాంతం సమీపంలో అతడి మృతదేహం ఉందన్న సమాచారం మేరకు ఎస్సై ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అడవిలో తిరుగుతూ నీరు, ఆహారం లేక చనిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు. మిస్సింగ్ కేసులో ఫిర్యాదు చేసిన వారిని పిలిపించగా దుస్తుల ఆధారంగా అది సారంగం మృతదేహమేనని కుటుంబ సభ్యులు గుర్తించారు. సగం కుళ్లిపోయి ఉండడంతో అక్కడే వైద్యులతో పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

పీఎస్‌ను సందర్శించిన ఏఎస్పీ

వెంకటాపురం(నూగూరు), మార్చి 24 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. మావోయిస్టుల కదలికలపై నిత్యం దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లోకి వచ్చిపోయే వారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాహనాలను సీజ్‌చేయాలని అన్నారు. ఆయన వెంట సీఐ బండారి కుమార్, ఎస్సై తిరుపతిరావు, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

ఖబరస్తాన్ ప్రహరీ ధ్వంసం చేసిన వారి అరెస్ట్

మహదేవపూర్, మార్చి 24 : మండలకేంద్రంలోని ఖబరస్తాన్ ప్రహరీని ధ్వంసం చేసిన వారిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవార కాటారం డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఖబరస్తాన్ ప్రహరీ ధ్వంసం చేశారని ముస్లింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో నాలుగు బృందాలు దర్యాప్తు చేపట్టగా నిందితులు నసుపూరి సాగర్, జోడు పవన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని విచారించగా తాగిన మైకంలో గోడ కూలగొట్టినట్లు అంగీకరించినట్లు చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. చాకచక్యంగా కేసును ఛేదించిన సీఐ, ఎస్సైని డీఎస్పీ అభినందించారు.

రోడ్డు విస్తరణకు భవన యజమానులకు నోటీసులు

గణపురం, మార్చి 24 : మండల కేంద్రంలోని 100 ఫీట్ల రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు చేసేందుకు సోమవారం పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ సిబ్బందితో కలిసి రహదారికి ఇరువైపులా భవన యజమానులకు నోటీసులు ఇచ్చారు. నోటీస్ అందించిన వారం రోజుల్లో మార్కింగ్ చేసిన ప్రదేశం వరకు నిర్మాణాలు, వస్తువులను తొలగించాలన్నారు. లేకపోతే పంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించనున్నట్లు తెలిపారు. అందుకు అయ్యే ఖర్చు యజమానులే భరించాల్సి ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు.

కెపాసిటీని బట్టి లోడింగ్ ఇవ్వాలి

కృష్ణకాలనీ, మార్చి 24 : లారీల కెపాసిటీని బట్టి లోడింగ్ ఇవ్వాలని కాకతీయఖని టిప్పర్స్ అసోసియేషన్ సభ్యుడు పుట్ట రవీందర్ యాదవ్, సబ్బం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కాకతీయఖని నుంచి బొగ్గు ట్రాన్స్‌పోర్టుకు ఖర్చులకణుగుణంగా ఆలోచించి 14, 16 టైర్ల లారీలకు పాసింగ్ ఇచ్చేందుకు టెండర్లు వేయాలని తెలిపారు. కానీ, కాంట్రాక్టర్లు స్వలాభాన్ని మాత్రమే చూసుకొని టెండర్లు వేయడం సరికాదని పేర్కొన్నారు. టెండర్లు వేసే ఏ ట్రాన్స్‌పోర్టు అయినా భూపాలపల్లి లోకల్ లారీలను 70 శాతం పెట్టుకోవాలని కోరారు. సింగరేణిలో భూములు కోల్పోయి లారీలు కొనుక్కొని కుటుంబాలను పోషించుకుంటున్న తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ట్రాన్స్‌పోర్టును నడవనీయమని హెచ్చరించారు.

వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్, మార్చి 24 : వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఈ నెల 22న ఆదిలాబాద్‌లో మొదలైన యాత్ర 29న భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రేగొండ, పలిమెల, మల్హర్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించనున్నట్లు చెప్పారు. భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. యాత్రలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్, ఉద్యాన వన శాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (చిరుధాన్యాలు) కౌంటర్‌ను పరిశీలించారు. అలాగే, సమావేశపు హాల్‌లో అన్ని శాఖల అధికారులతో బయోమెట్రిక్ హాజరు పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమయ పాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా చేయడం కోసం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయన్నారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు. కాగా, భూపాలపల్లి పట్టణంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఆయన వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు అబ్బాస్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

మల్హర్ : జెన్కో ఆధ్వర్యంలో తాడిచర్లలో ఏ ఎమ్మార్ కంపెనీ చేపడుతున్న బొగ్గు తవ్వకాల వల్ల భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు తాండ్రా మల్లేశ్ స్వరూపారాణి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతిపత్రం ఇచ్చారు. తాడిచర్ల డేంజర్ జోన్‌లో ఉన్న గృహాలను, భూములు కోల్పోవడం వల్ల ఉపాధి లేక చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయన్నారు. వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు.

ములుగు ప్రజావాణిలో 27 దరఖాస్తులు

ములుగురూరల్, మార్చి 24 : ములుగు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్టీవో వెంకటేశ్ వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయని, అందులో 8 భూ సమస్యలపై రాగా 19 ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజావాణి అనంతరం వారు అధికారులతో మాట్లాడుతూ దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ములుగు మండలంలోని లోతట్టు ప్రాంతాల రైతులకు లక్నవరం సరస్సు నుంచి సాగు నీరు అందించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అష్టుద్‌పాష కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అలాగే, నకిలీ విత్తనాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని, విత్తన ఏజెంట్లపై పీడీ యాక్టు నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. వెంకటాపురం(నూగూరు) మండలం ఇప్పగూడెం ఇసుక రీచ్‌ను నిలిపివేయాలని సీపీఎం నాయకులు గఫూర్‌పాష, వెంకట్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

ములుగురూరల్ : వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

అక్రమాలపై విచారణ జరిపించాలి

గోవిందరావుపేట : మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని పస్రా నాగారం గ్రామానికి చెందిన బీ యాకయ్య కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఆరెపల్లి కుమారస్వామి ఏడు నెలలుగా ఉద్యోగానికి హాజరుకాకుండా సెలవు పెట్టారని, ఆయనకు పూర్తి వేతనం మంజూరు చేయడంలో పలు అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇందుకు కారణమైన ఎంపీడీవోపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉద్యమకారులకిచ్చి హామీలు అమలు చేయాలి

ములుగురూరల్, మార్చి 24 : ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ఉద్యమకారులందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా చేపట్టిన బస్సు యాత్ర సోమవారం ములుగు జిల్లాకు చేరుకోగా ఉద్యమకారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఫించన్, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదన్నారు. అనంతరం ఏప్రిల్ 21న హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు మురహరి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, ఉద్యమకారులు గడ్డమీది భాస్కర్, రాజేశ్వర్‌రావు, ఏడు కొండలు, ముంజాల భిక్షపతి, సంజీవ, సర్దార్‌పాష, నరేందర్, గోపాల్‌రెడ్డి, పూలమ్మ, సంధ్య, రమేశ్, మల్లయ్య, శ్రీనివాసాచారి, సుగుణ, రాణి పాల్గొన్నారు.

కాటారంలో..

కాటారం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు మండలకేంద్రంలో

ములుగు